ప్రజాశక్తి
శుక్రవారం 10 జనవరి 2025 5
శ్రీ సత్యసాయి

అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

ఎఫ్‌పిపిసిఎ బాదుడు..!



- విద్యుత్ బిల్లులో ఒకేసారి మూడు అదనపు భారాలు
- హడలెత్తిపోతున్న వినియోగదారులు
- వినియోగించిన కరెంట్ కంటే ఇతర ఛార్జీలే అధికం
- సామాన్య ప్రజానీకం విలవిల

విద్యుత్ బిల్లులో ఎఫ్‌పిపిసిఎ బాదుడు జనం నడ్డివిరుస్తోంది. వాడిన విద్యుత్ కంటే అదనపు ఛార్జీలే బిల్లులో ఎక్కువగా వచ్చాయి. గత నెలలో రెండు అదనపు ఛార్జీలు ఉండగా ఈ నెల మరొకదాన్ని కలిపి ఇచ్చారు. దీంతో విద్యుత్ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. ఈ భారాలపై గత ప్రభుత్వం తప్పిదం అంటూ కూటమి సర్కార్ తప్పించుకునే పనిలో పడగా, ఈ భారమంతా కూటమి ప్రభుత్వానిదేనంటూ వైసీపీ విమర్శలు చేస్తోంది. ఇలా ఈ రెండు పార్టీల విధానాలతో జనాల నెత్తిన అదనపు భారాలు పడుతున్నాయి. వినియోగదారులు వినియోగించిన విద్యుత్‌కు వస్తున్న కరెంట్ బిల్లులకు ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. ఈ నెల వచ్చిన విద్యుత్ బిల్లులను చూసి జనాలు లబోదిబోమంటున్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 13 లక్షలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతల విద్యుత్ కనెక్షన్లు సామాన్య ప్రజానీకానికి సంబంధించినవే. డిసెంబర్ నెలలో ఎఫ్‌పిపిసిఎ (ఫ్యూయల్ అండ్ పవర్ పర్చస్ కాస్ట్ అడ్జస్ట్మెంట్) ఛార్జీలు రెండు ఉండగా, జనవరి నెలలో ఎఫ్‌బిపిసిఎ భారాలు చేరాయి. దీంతో బిల్లుల మోత మోగుతోంది. 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ పంపిణీలు అదనపు ఖర్చుల పేరుతో జనాలపై విద్యుత్ బిల్లుల బాదుడు తారస్థాయికి చేరింది. విద్యుత్ బిల్లులో సగం అదనపు ఛార్జీల భారమే ఉంటోంది. గత వైసిపి పాలనలో ఏడుసార్లు అదనపు ఛార్జీల భారం వడ్డించగా, కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో రెండు సార్లు అదనపు ఛార్జీల భారం మోపింది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల పెంచబోమంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వరుస విద్యుత్ ఛార్జీల భారాన్ని జనంపై వేస్తోంది. ప్రస్తుతం శీతాకాలం కావడంతో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. చలి విపరీతంగా ఉండడంతో ఫ్యాన్ కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది. ఇక ఏసీ, ఎయిర్ కూలర్లను వినియోగించడం లేదు. ఇలాంటి సమయంలోనే సామాన్యులకు సైతం రూ.500పైగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. ఇక వేసవి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

"హిందూపురం పట్టణంలోని ధర్మపురంలో నివాసముంటున్న కష్ణమూర్తి డిసెంబర్ నెలలో వినియోగించిన విద్యుత్‌కు జనవరి నెలలో విద్యుత్ శాఖ బిల్లు ఇచ్చారు. ఇందులో విద్యుత్ వినియోగించినందుకు రూ.741 బిల్లు ఉండగా, రూ.414 అదనపు ఛార్జీలను చేర్చి మొత్తం రూ.1155 ఇచ్చారు. పట్టణంలో నివాసముంటున్న బాబా ఫక్రుద్దీన్ వినియోగించిన విద్యుత్‌కు రూ.246 బిల్లు వస్తే అదనపు ఛార్జీలు రూ. 447 కలిపి మొత్తం రూ.693 బిల్లు వచ్చింది. ఈయనకు వాడిన విద్యుత్ బిల్లు కంటే అదనపు ఛార్జీలే అధికంగా పడ్డాయి. ఇది వీరిద్దరి పరిస్థితే కాదు ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారునిపై అదనపు బాదుడు తడిసి మోపెడవుతోంది".

గట్టిగానే భారాలు..!

ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం మరోపక్క భారాలను గట్టిగానే మోపుతుంది. గడిచిన ఆరు నెలల్లో రెండు ఎఫ్‌పిపిసిఎ విద్యుత్ భారాలను జనాలపై మోపింది. వంటనూనె, ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీనికి తోడు కరెంటు ఛార్జీల పేరుతో మరింత భారాన్ని జనంపై వేస్తోంది. కరెంట్ బిల్లులో ఫిక్స్‌డ్, కస్టమర్, ఈడి, సర్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీల మోత మోగుతోంది. విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం జనాలను పీల్చి పిప్పి చేస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



CALL 1912
CUSTOMER CARE 24/7
APSPDCL
Demand / Disconnection notice
(As per APERC Reg No.5 of 2004)
CIRCLE ANANTHAPUR
BILL DATE 07-01-25 11:41
BILL NO 7315607011141381125
NAME KRISHNA MURTHY D
USC NO 7311101017597
Aadhar Number XXXXXXXX7680
Mobile Number XXXXXX2227
SECTION HINDUPUR-D1
Bill Method IrDA
METER NO 34724847
Meter Type IRDA
DTR Code 307311130021
POS DOMESTIC (A)
CAT:LT1 SUB CAT:0 PH :1
CONTRACTED LOAD .99
BILL PERIOD 07.01.25 06.12.24

	PRESENT	PREVIOUS
MTR STATUS	01	01
KWH	8821.0	8642
KVAH	0	0
SOLAR	0.0	0
OLD MTR KWH		0
OLD MTR KVAH		0
BILLED UNITS		179.0/0.0
AVERAGE UNITS		211
SOLAR UNITS		0.0
NET UNITS :		179.0
RECORDED M.D :	1.0	MF :1
MIN/ENERGY CHRGS		741.00
FIXED CHARGES		10.00
CUSTOMER CHARGES		50.00
ELECTRICITY DUTY		10.74
FPPCA(2022_05)		90.00
FPPCA(2023_05)		78.08
FPPCA(2024_12)		71.20
INTEREST ON ED		0.06
SURCHARGE		25.00
OTHER CHARGES		0.00
ADJUSTMENTS		0.00
TrueUp Charges(30/36)		79.16
AP GOVT SUBSIDY		0.00
Loss/Gain (+ / -)		-0.24
BILL AMT		Rs.1155.00
ARREARS		0.00
TOTAL DUE		Rs.1155.00
AGL Demand		0.00
ACD Amount		0.00
Development Charges		0.00
DUE DATE		22-Jan-2025
DISCONNECTION DATE		07-Feb-2025

LAST PAID :1095 on 29-12-2024

జనవరి నెలలో వచ్చిన బిల్లులో ఎఫ్‌పిపిసిఎ బాదుడు

భారాలు భరించలేం...

అదనపు ఛార్జీలు భరించలేకపోతున్నాం. వాడుకున్న కరెంటు కంటే అదనపు ఛార్జీల భారంతో నలిగిపోతున్నాం. అనేక ఛార్జీల పేరుతో భారం వేస్తున్నారు. గత నెల బిల్లుకంటే ఈ నెల బిల్లులో రూ.260 వరకు అదనపు ఛార్జీల భారం పడింది. అదనపు ఛార్జీలు భరించలేని స్థాయికి చేరాయి. ప్రభుత్వాలు మారినా భారాలు మాత్రం తగ్గలేదు. ఇలాగైతే సామాన్యులు ఎలా బతకాలో ప్రభుత్వమే చెప్పాలి.

రవి కుమార్, చౌళూరు.

సర్దుబాటు పేరుతో భారాలా..

కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు పేరుతో జనంపై అదనపు బాదుడు వేస్తోంది. ప్రతి పక్షంలో ఉన్న సమయంలో విద్యుత్ ఛార్జీలపై బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టి, అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వని కన్న అదనంగా విద్యుత్ ఛార్జీలు బాదుతున్నారు. వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలి. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్.వెంకటేష్.

పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పరిశ్రమల స్థాపనకు జిల్లాలో ముందుకు వచ్చే అవుత్సాహిక పారిశ్రామికవేత్తలకు విరివిగా రుణాలు అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సుహాని సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి పథకం కింద నిరుద్యోగ యువతకు విరివిగా రుణాలు అందించాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే పనులు వేగవంతం చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించిన ప్లాట్‌లలో పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమ స్థాపనకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. సింగిల్ డెస్క్ పోస్టల్‌లో పెండింగ్‌లో ఉన్న పది పరిశ్రమలకు సంబంధించి అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. పెండింగ్‌లో ఉన్న వాటిని ఈనెల 31వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలని పర్యావరణ ఇంజినీర్ భూగర్భ జల విభాగంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎంఈజిపి కింద దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంకులు పరిశీలించి రుణాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం రమణకుమార్, డిపిఒ సమత, కమిషనర్ ప్రహ్లాద, నైపుణ్య అభివృద్ధి అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలి

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూ సేకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ టిఎస్ చేత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జాతీయ రహదారుల, రైల్వేలు, రోడ్ల భవనాల శాఖ, చిన్న నీటి పారుదల భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు. చిలమత్తూరు, గోరంట్ల, చాగలేరు గ్రామ ప్రజలతో మాట్లాడి భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలన్నారు. బుక్కపట్నం తహశీల్దార్ ఈ నెల 16న పరిష్కరించబడిన భూ సేకరణ పై నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌డి అశోక్ రెడ్డి, గిడ్డయ్య, హైవే మేనేజర్ ముత్యాలరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే నేరం

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎక్కడ కోడి పందాలు నిర్వహించరాదని అది చట్టరీత్యా నేరమని కలెక్టర్ టిఎస్.చేతన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లో కోడిపందేలు చట్టరీత్యా నేరమని తెలిపే గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. జీవ జంతుసంరక్షణ చట్టం కింద కోడిపందాలు ఆడినా, ప్రోత్సహించినా నేరమని, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గ్రహించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రొద్దంలో యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

నియోజకవర్గంలో రోడ్లన్నీ బాగు చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలంలో ముత్యాలంపల్లి నుంచి వెంకటాపురం వరకూ జరుగుతున్న రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే సునీత ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి పరిశీలించారు. సుమారు 4.5 కి.మీ. మేర ఉన్న ఈ మార్గంలో రూ. 75 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులు చేపట్టారు. ఇప్పటికే పనులు దాదాపు పూర్తయ్యిన నేపథ్యంలో వారు రోడ్డు నాణ్యతను పరిశీ లించారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ముత్యాలంపల్లిలో పరి టాల రవీంద్ర నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని పరిశీలించి మరమ్మతులు చేయించాలని చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎగువపల్లి నుంచి పిఆర్.కొట్టాల వరకూ రోడ్డు మరమ్మతులకు గురైన నేపథ్యంలో దాదాపు రూ. 2.7 కోట్ల వ్యయంతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును పరిశీలించారు. ఇక్కడ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. వాల్మీకి, కనకదాసు, టిప్పుసుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయా సామాజిక వర్గాల ప్రజలు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ గత ఐదేళ్లుగా గ్రామాల్లో ప్రజలు రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని ప్రధాన్యతా క్రమంలో పనులు చేపడుతామని తెలిపారు. వారి వెంట స్థానిక టిడిపి నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

పూర్తయిన రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా 'శెట్టిపి' ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి-పెనుకొండ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రారెడ్డి ఎన్నిక పట్ల గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కాకినాడలో జరిగిన 17వ విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభల్లో రాష్ట్ర నాయకత్వం ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. శెట్టిపి జయచంద్రారెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి, కోశాధికారి, గౌరవాధ్యక్షులుగా, అధ్యక్షులుగా, జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్‌గా పనిచేశారన్నారు. 50 ఏళ్ల తర్వాత ప్రప్రథమంగా దక్షిణ ప్రాంతమైన శ్రీసత్యసాయి జిల్లాకు అవకాశం కల్పించడం గొప్ప విషయం అన్నారు. జయచంద్రారెడ్డికి యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతాలక్ష్మి, కోశాధి కారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు సి.తాహిర్‌వలి, కె.శివశంకర్, సి.లక్ష్మీ నారాయణ, జిసి.నరేష్ కుమార్, వైవి.సుబ్బారెడ్డి, డి.అనిల్‌కుమార్, ఎం.లతాదేవి, డి.నరసింహప్ప, రాష్ట్ర కౌన్సిలర్స్, ఎంవి. మారుతిశ్రీనివాస్, ఎం.మేరీవరకుమారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ యు. మహంతేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.

యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని నారనాగేపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. నారనాగేపల్లి గ్రామానికి చెందిన ధనుంజయ గౌడ్ కుమార్తె ఎల్లమ్మ సౌజన్యంతో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిసి.నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్ఎం రామాంజనేయులు సమక్షంలో 30 మంది విద్యార్థులకు ఉచితంగా మోడల్ పేపర్లు పంపిణీ చేశారు. నరేష్‌కుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపైనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా నిష్ణాతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత మోడల్ పేపర్లు రూపొందించిందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సానిపల్లి గంగాధర్, ట్రెజరర్ ఎం.నరేష్, నాయకులు రాజశేఖర్, మహేష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మడకశిర : మండలంలోని సిద్ధగిరి ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, హెచ్ఎం ఉమేష్ యుటిఎఫ్ రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను ఆవిష్కరించిరు. భూతన్న మాట్లాడుతూ విద్యార్థులు ఈ మోడల్ పేపర్లను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు విఎన్.మాలింగప్ప, సీనియర్ నాయకులు ఈశ్వర్, గుడిబండ ఉపాధ్యక్షుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాగి పంట సాగు విస్తీర్ణం పెంచాలి

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలో రాగి పంట సాగు విస్తీర్ణం పెంచాలని వ్యవసాయ సంయుక్త సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ సూచించారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, తదితర అంశాలపై గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాగి పంట సాగు విస్తీర్ణం పెంపుపై చర్చిం చారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ రాగికి కనీస మద్దతు ధర రూ. 4,290 చొప్పున కొనుగోలు చేస్తుంద న్నారు. రబీ 2024-25లో ఈ పంటలో నమోదైన వారి నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఖరీఫ్-2024లో కందులు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 7,550 కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు. కావున రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రబీ 2024-25 వరి పంటకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్‌కు ఈ నెల 15వ తేదీ వరకూ గడువు పొడిగించారన్నారు. కావున వరి పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకొని క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. పంట పెట్టిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకునేలా చూడాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని, ఆసక్తి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. సమావేశంలో ఏవో శ్రీలత, ఎఇఒ పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని తురకలాపట్నం ఎంపిపి స్కూల్‌లో గురువారం స్థానిక టిడిపి నాయకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ మంత్రి సవిత పుట్టినరోజు సందర్భంగా 92 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, విద్యా సామగ్రి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పుష్ప, హనుమంతు, వెంకటరమణ, శివానంద, బైలంజి, రాజప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజనం ఏర్పాటు

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మండలంలోని ఎన్ఎస్ గేట్ పిహెచ్‌సిలో గురువారం గర్భిణులకు డాక్టర్ రవినాయక్ ఆధ్వర్యం లో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులతో పాటు రోగులు దాదాపు వంద మందికి సికె.పల్లి ఎస్ఐ సత్యనారాయణ సొంత ఖర్చులతో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవినాయక్, ఎస్ఐ సత్యనారాయణ, గోవిందమ్మ, సిహెచ్ఒ పద్మావతి, పిహెచ్ ఎన్ రామలక్ష్మి, వెంకటనారాయణ, సూపర్‌వైజర్స్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఎల్‌టి, ఆశాలు పాల్గొన్నారు.

గోకులాల ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అగళి

మహాత్మగాంధీ జాతీయ సమగ్ర గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎంపిడిఒ యాద వేంద్ర, ఎపిఒ శివన్న తెలిపారు. మండలంలో పనులు పూర్తయిన గోకులం షెడ్లను సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీ ఇనగలూరు, హళ్లికెర, మధూడి, రావుడి, పి.బ్యాడిగెర, 11న నరసంభూది, కోడిపల్లి, 12న అగళి పంచాయతీలో గోకులాలను ప్రారంభిస్తా మన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తిరుపతి ఘటన దురదృష్టకరం

ప్రజాశక్తి-మడకశిర రూరల్

తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమని ఎఐసిసి సభ్యులు సుధాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి : వైసిపి

తిరుపతిలో జరిగిన తొక్కిసలాటకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వైసిపి వక్కలిగ అను బంధ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రంగేగౌడ్ ఆరోపించారు. పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-పెనుకొండ

సంక్రాంతి సందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములుయాదవ్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి, బిజెపి, జనసేనపార్టీల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ముత్యాల ముగ్గుల పోటీలు, సంప్రదాయాలకు పెట్టింది పేరు అన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10వేలు, రూ. 5వేలు, రూ. 3వేలు అందజేస్తామన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో నియోజకవర్గంలోని మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దయ్య, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, రమణమ్మ, అనసూయమ్మ, చంద్రకాంతమ్మ, శ్రీదేవి, త్రివేంద్ర, నాగరాజురెడ్డి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, నంజుండ, నారాయణనాయక్, బోయ నంజుండ, షౌకత్, కృష్ణమూర్తి, చెన్నరాయుడు, సోము, మంజునాథ్, గోపాల్ పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాలలో..

పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథులు విశ్రాంత ఎంఇఒ శివయ్య, ఘనగిరి పాఠశాల కరస్పాండెంట్ ఇలియాజ్, కిషోర్ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ లింగారెడ్డి విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను వివరించారు.

సిద్ధార్థ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గుర్రం స్వారీలో జాతీయ స్థాయిలో నవ్యశ్రీ ప్రతిభ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

నవ్యశ్రీ గుర్రం స్వారీలో జాతీయ స్థాయిలో రాణిస్తోంది. పట్టణంలోని షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శిల్ప కుమార్తె నవ్యశ్రీ చిన్నప్పటి నుంచే ఉన్న మక్కువతో బెంగళూరులో గుర్రం స్వారీలో శిక్షణ పొందుతోంది. 2021 నుంచి జాతీయ స్థాయి గుర్రం స్వారీ పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ కనబరుస్తోంది. ఏటా డిసెంబర్‌లో జరిగే పోటీల్లో నవ్యశ్రీ పాల్గొంటూ ప్రత్యేక ప్రతిభ కనబరుస్తూ రాణిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 2 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్, 1 బ్రాంజ్ మెడల్ సాధించి బెస్ట్ రైడర్ అవార్డు సొంతం చేసుకుంది. అలాగే గతేడాది ఎఫ్ఈఐ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో 5, 6 స్థానాలు సాధించింది. వచ్చే ఏడాది జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన నుంది. నవ్యశ్రీ మాట్లాడుతూ ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ పోటీల్లో భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. శిల్ప మాట్లాడుతూ తమ కుమార్తె నవ్యశ్రీ ఆశయ సాధనకు తమ వంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి గుర్రం స్వారీలో మెడల్స్ సాధించి బెస్ట్ రైడర్ అవార్డు సొంతం చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఆసియా స్థాయిలో పాల్గొని దేశం తరపున ప్రాతినిధ్యం వహించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జ్ఞాపిక అందుకుంటున్న నవ్యశ్రీ

రహదారి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోనిఎర్ర పల్లి గ్రామ సమీపంలో ఉన్న అమాసమ్మ ఆలయం వద్దకు వెళ్లే రహదారి సమస్యను అధికారులు గురువారం పరిష్కరించారు. ఆర్డీవో సువర్ణ, తహశీల్దార్ నీలకంఠారెడ్డి తదితరులు స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించారు. ఈ రహదారి సమస్య మూడు సంవత్సరాలుగా నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, సర్వేయర్ సురేష్, విఆర్ఒ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - గాండ్లపెంట

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యు టి ఎఫ్ తయారుచేసిన పదోతరగతి మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ కృష్ణనాయక్, యుటిఎఫ్ జిల్లా నాయకులు వైవి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఇస్మాయిల్ ఆజాద్ తన వంతుగా 120 మంది విద్యార్థులకు పది స్టడీ మెటీరియల్‌ను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్, చిన్నప్పయ్య, గంగాధర్, మన్సూర్‌బాషా, విశ్వనాథ్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఆ మల్లికార్జున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించండి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల డొక్కా సీతమ్మ అన్న క్యాంటీన్‌ను ఆయన గురువారం తనిఖీ చేశారు. అక్కడ అల్పాహారం చేస్తున్న వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్సన్, కేశవ పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్య పోటీలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేమన శతకం పై పద్య పోటీలను గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం ఆధ్వర్యంలో ఈ పద్య పోటీలు జరిగాయి. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు వేమన పద్య పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ పద్యం చెప్పిన విద్యార్థులను ఎంపిక చేశారు. విజేతలకు ప్రశంసాపత్రాలతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ముని వెంకటప్ప, ఉపాధ్యాయులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని సప్తగిరి ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి, విద్యాసంస్థల ఎట గంగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, ఆదర్శ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడల్లో రాణించిన వారికి ట్రోఫీతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్, నెహ్రూ యువ కేంద్ర కార్యాలయ సిబ్బంది సాయినాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి - తాడిమర్రి

తాడిమర్రి శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖాధికారి శీనానాయక్, పాఠకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో ధర్మవరంల గురువారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 99 కంపెనీల ప్రతినిధులు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి పలువురిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో మంత్రి కార్యాలయం ఇన్‌ఛార్జి హరీష్ బాబు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కిశోరి వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిడిపిఒ లక్ష్మీ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, లత, మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజన సౌకర్యం

తలుపుల : ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో తలుపుల మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు భోజనసౌకర్యం కల్పించారు. స్థానిక కుమ్మర పేట లో ఉన్న మన్సూర్ సాఫ్ట్వేర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పోరాటాలతోనే ఇళ్ల స్థలాల సాధన : వ్యకాసం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

నేటి ప్రభుత్వాలు పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలను ఇచ్చే పరిస్థితి లేదని వాటిని పోరాటాలతోనే సాధించుకోవాలని వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పుట్టపర్తి నగర పంచాయతీలోని వివిధ కాలనీల వారితో స్థానిక కార్మిక కర్షక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప పేదల సొంతింటి కల నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీలు పేదల పేరుతో అవినీతి మయం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాల గురించి ఊసేత్తడం లేదని విమర్శించారు. పేదల అర్జీలు బుట్ట దాఖలు తప్ప పరిష్కారం కాలేదన్నారు. పుట్టపర్తి వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఇళ్ల స్థలాల కోసం సంఘటితంగా పోరాటాలు చేయాలని ఈ పోరాటాల్లో రెవిన్యూ అధికారులు , పోలీసు నిర్బంధాలను ఎదుర్కొవాలని అన్నారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ కోసం ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ కన్వీనర్ గా ప్రమీల , కో కన్వీనర్లుగా సరస్వతి, మీనాక్షి, సభ్యులుగా నూర్జహాన్, లీలాభాయి, లీలావతి, రాము, రామచంద్ర, శిరీష, రామలక్ష్మమ్మ, మంజుల, చిన్నమ్మతో పాటు 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక మహిళా సంఘం జిల్లా నాయకులు రమాదేవి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా బత్తలపల్లి '

ప్రజాశక్తి - బత్తలపల్లి

బత్తలపల్లి గ్రామ పంచాయతీని మహిళా స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో నరసింహనాయుడు తెలిపారు. గురువారం బత్తలపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన కార్యక్రమానికి ఎన్ఐఆర్డి(నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్) నుంచి రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ నుంచి డీపీవో నిర్మల్ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయతీలో సర్పంచు అక్కిం కాశమ్మ, మండల పరిషత్లో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జిల్లా ప్రాదేశిక మెంబర్‌గా సుధ ఎన్నికయ్యారన్నారు. అదేవిధంగా పొదుపు సంఘాల మహిళల ఆధ్వర్యంలో మహిళా మార్ట్‌ను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు, మండల అధికారులు సమన్వయం చేసుకొని పంచాయతీ అభివద్ధికి కృషి చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది. మండలస్థాయి అధికారులు అందరూ పని చేసి బత్తలపల్లి పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తద్వారా ప్రోత్సాహక బహుమతి కింద రూ.కోటి ఇస్తారని తెలియజేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయం, గ్రామ సచివాలయం, ఐకేపీ కార్యాలయంలో అధికారులతోనూ, మహిళలతోనూ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి: ఎంపీడీవో నరసింహనాయుడు, ఏపీఎం సుదర్శన్ రాజు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది. పొదుపు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి : సిఐటియు

స్టేషన్ అధికారికి వినతిని ఇస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని మోడల్ కాలనీలో నివాసం ఉంటున్న ఆశ వర్కర్ నసీమా మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబ శివ, సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మోడల్ కాలనీలోని తన ఇంట్లో ఆశావర్కర్ మృతిచెందిందని ఈ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ విషయంపై టూటౌన్ సిఐతో ఫోన్ మాట్లాడి, స్టేషన్ అధికారిణికి వినతిని అందించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు ఆశ వర్కర్ నసీమాను ఇంట్లో హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి, మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య, జిల్లా సహాయ కార్యదర్శి రాధమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అంజమ్మ, జిల్లా నాయకురాలు ముంతాజ్, శబరి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధ్యం

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి పట్టుదలతో చదివితే తప్పకుండా విజయం సాధ్యమవుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సేవకులు స్వామి బాలచంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించి ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం "గమ్యం" పేరిట స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిస్వార్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి బాలచంద్ర మాట్లాడుతూ, విజయాన్ని సాధించడానికి శ్రమించడం తప్ప ఇతర అడ్డదారులేవీ లేవన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిస్వార్ధ ఫౌండేషన్ ప్రతినిధి సిద్ధగిరి శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం, ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబుళం, కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ లోక్‌నాథ్, కార్యదర్శి రామాంజనేయులు, సీనియర్ ఉపాధ్యాయులు అమర నారాయణ రెడ్డిలతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలలో మెరుగైన సౌకర్యాలు : డిఇఒ

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

మండల పరిధిలోని జగరాజు పల్లి లో ఉన్న ఆదర్శ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని డిఇఒ క్రిష్టప్ప పేర్కొన్నారు. బాలికల వసతి గృహంలో మౌలిక వసతులు కరువు అనే శీర్షికన ప్రజాశక్తిలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు డిఇఒ క్రిష్టప్ప ఎంఇఒ ఖాదర్‌వలితో కలసి పాఠశాలలను సందర్శించారు. అక్కడ డ్రయినేజీ, భవనంలోని సదుపాయాలు, భోజన సౌకర్యం తదితర వాటిని పరిశీలించారు. అక్కడ మౌలిక సదుపాయాలు లేవన్న సంగతి గుర్తించారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలను సందర్శించి అక్కడి సమస్యలను గుర్తించామన్నారు. సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సంగతి గమనించామన్నారు. వసతిగృహం నిర్వహణ సరిగా లేదన్నారు. అందుకు బాధ్యులైన అధికారులపై తగు చర్యలు నిమిత్తం రీజినల్ జాయింట్ డైరెక్టర్ కు నివేదికను పంపుతామని చెప్పారు.

ఆలయం వద్ద పటిష్ట ఏర్పాట్లు : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కదిరి టౌన్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఖాద్రీ నరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన కదిరి పట్టణంలోని శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శన ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే అత్యవసర సమావేశం నిర్వహించారు. అలంకరణ పనులు ఏర్పాట్లను అధికారులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దర్శన టోకన్ల వద్ద తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమని అన్నారు. తిరుపతిలో జరిగిన ఘటన మనందరిపై బాధ్యత పెరిగిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారన్నారు. వారికి అసౌకర్యాలు కలగకుండా కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట సన్యాసి శర్మ, డీఎస్పీ శివనారాయణ స్వామి, ఆలయ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పోలీసులు కదిరి పట్టణంలో ట్రాఫిక్ మళ్లించారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ నారాయణరెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవార సాయంత్రము 5 గంటల వరకు కదిరి టౌన్ పట్టణ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించామన్నారు. వేరువేరు ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చిన భక్తుల సౌకర్యార్థం కదిరి పట్టణములో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్, రోడ్లు భవనాలు బంగళా, నానా దర్గా గ్రౌండ్, అగ్రికల్చర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం అవుట్ ఫీల్డ్ వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు

దళితులపై దాడులను సహించం : కెవిపిఎస్

ప్రజాశక్తి-హిందూపురం

దళితులపై ఎక్కడైనా దాడులు జరిగితే సహించే ప్రసక్తే లేదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు హెచ్చరించారు. గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో కొట్నూరు నాగుల కట్ట వద్ద కాలనీవాసుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఏ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం ఏర్పడిన సంఘం అని అన్నారు. దళితులపై దాడులు జరిగితే అందుకు వ్యతిరేకంగా రాష్ట్రంలో కెవిపిఎస్ పోరాడుతుందని చెప్పారు. డప్పు కళాకారులకు పెన్షన్ ఏర్పాటు చేయించి గుర్తింపు కార్డులు ఇప్పించి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం పోరాడి సాధించామన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సంజీవ రాయుడు, ప్రధాన కార్యదర్శిగా మూర్తి, సహాయ కార్యదర్శిగా హనుమంతు, ఉపాధ్యక్షులుగా కిష్టప్ప, ట్రెజరర్ గా పద్మ, కమిటీ సభ్యులుగా మీనాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామంజప్ప, రాజప్పచ జోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మండలంలోని బత్తలపల్లి వద్ద ఉన్న గంటల మారెమ్మ గుడి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. బాగేపల్లికి చెందిన శంకరప్ప, గీతమ్మ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి తమ బంధువుల అంత్యక్రియలకు వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి బాగేపల్లికి బయలుదేరారు. గంటల మారమ్మ కనుమ వద్ద హైవే పనులు జరుగుతున్న స్థలంలో. వీరిని గమనించని టిప్పర్ డ్రైవర్ లారీని వెనుకకు తీయగ ద్విచక్ర వాహనం టిప్పర్ కు తగిలి కిందికి పడింది. ఈ ప్రమాదంలో శంకరప్ప కుడి కాలు పూర్తిగా విరిగిపోయింది. గీతమ్మ, ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంట్లో విలువైన వస్తువులు ఉంచొద్దు : సిఐ

ప్రజాశక్తి-గోరంట్ల

సంక్రాంతి సెలవులు, మరే ఇతర కారణాలతో ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి లేదా బ్యాంకుల్లో భద్రపరచి వెళ్లాలని సిఐ బోయ శేఖర్ గురువారం ఓ ప్రకటనలో సూచించారు. సంక్రాంతి సెలవులు కావడంతో చాలా మంది పిల్లలతో కలిసి ఊర్లకు వెళ్తారు. ఇదే అదునుగా చూసుకొని దొంగలు ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడే అవకాశం ఉంది. కావున మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్లు ఆఫ్ చేసి వెళ్లాలని, తద్వారా అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. మండలంలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదస్థితిలో సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని 1, 3వ సచివాలయాలను గురువారం ఎంపిడిఒ నరేంద్రకుమార్ పరిశీలించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ, జియో కోఆర్డినేటర్స్, పిఎసిఎస్ మిస్సింగ్ సిటిజన్స్ సర్వేలకు సంబంధించి పురోగతి, రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు పని వేళలోల అందుబాటు లో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రాణ రక్షణకై వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. గురువారం పట్టణంలోని రవాణా కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తే తమ ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలు కాపాడినవారవుతారన్నారు. అనంతరం కార్యాలయ సమీపంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు శ్రీనివాసులు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్‌బృందం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని కెహెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీలలో నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం పర్యటించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గత ఐదేళ్ళలోని కళాశాల అభివృద్ధిని, విద్యా కార్యకలాపాలను న్యాక్ సభ్యులకు తెలియజేశామన్నారు. న్యాక్ ప్రమాణాలతో కళాశాలలో వున్న మౌలిక వసతులు, బోధన, పరిశోధన వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు , పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుయేసి కో-ఆర్డినేటర్ ఏ.కిరణ్ కుమార్, న్యాక్ కో-ఆర్డినేటర్ ఎస్.పావని, అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

సంక్రాంతి పండుగ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ బాబు తెలిపారు. ఈ పోటీలు జనవరి 13, 14 తేదీలలో(రెండు రోజులపాటు) ధర్మవరం కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, మహిళలు పాల్గొనాలని తెలిపారు. పోటీలు నిర్వహించడం ద్వారా సంప్రదాయాలను పటిష్టం చేయడమే కాకుండా, ఆరోగ్య క్రీడా విభాగంలో ప్రజల్లో చైతన్యం పెంచే అవకాశాలు ఉంటాయని తెలిపారు. క్రీడలు ప్రజల మధ్య స్నేహభావం, సహకారం, ఆరోగ్యం పెంపొందించడంలో గొప్ప పాత్ర పోషిస్తాయని తెలిపారు.

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - కదిరిటౌన్

వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు . ఈ మేరకు గురువారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు.

'శెట్టిపి' ఎంపికపై యుటిఎఫ్ హర్షం

ప్రజాశక్తి - కదిరి టౌన్

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శెట్టిపి జయచంద్రారెడ్డి ఎంపికఅవడం పట్ల యుటిఎఫ్ జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహెర్ వలి, వై.వి. సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు ఆజంబాషా, మల్లికార్జున, సునీల్ కుమార్, సంతోష్ కుమార్ తో పాటు కదిరి డివిజన్‌లోని పది మండలాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఎపి జెఎసి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హిందూపురం

ఎపి ఉద్యోగుల జెఏసి అమరావతి రాష్ట్ర స్థాయి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎపి జెఏసి జిల్లా చైర్మేన్, డిప్యూటి తహశీల్దార్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మాట్లాడుతు ఎపి ఉద్యోగుల జెఏసి వారు రూపొందించిన క్యాలెండర్‌లో సమగ్ర సమాచారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సూరేష్, బాబయ్య, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్, తదితరులు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

రూపా రాజా పిసిఎంఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మండలంలోనినాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దు రైతు, పల్లె పడచు, వేషధారణలతో అలరించారు. విద్యార్థులు రంగురంగుల గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఇది రైతులకు పంటలు చేతికొచ్చే కాలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం :నేటితరం సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించి భవిష్యత్ తరాలకు అర్థమయ్యే రీతిలో వ్యవహరించాలని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు కలిసి పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ డా. యమ్. ప్రగతి, సామాజిక కార్యకర్త రూపలేఖ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, కళాశాల అధ్యాపకులు యశోదాదేవి, రమేష్, శ్రీలక్ష్మి, రవినాయక్, సుమంగళి, పార్వతి, భోజప్ప, శ్రీధర్, సరస్వతి, ప్రకాశరావు, అశ్వర్థప్ప, సుబ్బరాయుడు, రంగనాయకులు, మారుతిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : బత్తలపల్లిలోని శ్రీజ్యోతి హైస్కూల్ నందు గురువారం చిన్నారులతో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దర్శతేజ. ఉపాధ్యాయులు నాగపెద్దిరాజు, పరశురాం, కాటమయ్య. మధు, వెంకటపతి, శంకరయ్య. ఉమాదేవి, లక్ష్మి, ధనలక్ష్మి, లావణ్య, దనలక్ష్మి, గంగాదేవి, గీత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు :స్థానిక రెయిన్‌బో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో వివిధ రకాల స్కిట్స్‌తో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాధారణలో కనిపించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. జయసింహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పలు పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఎస్‌బిఐకాలనీలో గల శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాల, పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల,శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల, సూర్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, కాకతీయ విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.